# కథ

# కారుచీకట్లో కాంతిరేఖ

డా|| యన్. రామచంద్ర

వాస్తవికతను భరించేశక్తి వ్యక్తికి తగ్గిందా, లేదా తాను భరించే రీతిలో వాస్తవికతలేదా? తక్కిన ప్రపంచం కంటె నిజాయితీగా భిన్నంగా జీవించాలనే పట్టుదల, అందుకు కావలసిన ఆత్మ స్థైర్యం మెండుగా ఉండటం వల్ల నా ఆలోచనల్ని, ప్రవర్తననీ మార్చుకోవటం సాధ్యం కాలేదు. నాతో పాటు లోకం మార్పు కావాలనుకోవటం కూడా సాధ్య మయ్యేది కాదు. 'గతాను గతికో లోకః నలోకః పారమార్థికః'. ఉదయాస్తమయాల్లాగా జీవితం సాదాసీదాగా సాగిపోతే చాలనుకొనే వాళ్ళ సంఖ్య ఈనాడు బలమైంది.

మా యింటికో పురోహితుడు కం జ్యోతిష్కు డున్నాడు. గాఢంగా గాకపోయినా తెలిగ్గానైనా సంస్కృత శ్లోకాలకు ముఖ్యంగా కావ్యాల్లోని ధర్మా లకు అర్థం చెప్పి మా యింటి వాళ్ళను ఒప్పిస్తుం టాడు. ఆయన ఇచ్చే వివరణలో, విశ్లేషణలో ఎక్కడో చిన్న వెలితి ఉన్నట్లు స్ఫురించేది. ఆయన్ను ఎదుర్కొనే విద్యాబలం మనో ధైర్యం నాకు లేవని తెలుసు. ప్రాథమికమైన వైజ్ఞానిక పరిచయం, లోకానుభవం, వ్యుత్పన్నత సాధనకై వినటమే ధ్యేయంగా పెట్టుకున్న వాణ్ణి.

మా ఇంటి పూర్తి భౌగోళిక స్వరూపం శాస్త్రికి తెలుసు. ఇంటి వాస్తును పదేపదే ప్రస్తావించేవాడు. తనకంటే తిరుమలప్ప ఈ విషయంలో ఇంకా సాధికారత కలవాడని తాతయ్యను, మా అమ్మను నమ్మించగల్గాడు. వాస్తు సరిగా లేకనే మానాన్న త్వరగా కాలం చేశాడని అమ్మ అప్పుడప్పుడు కంటనీరు పెట్టుకోవటం చూశాను. ఇదీ శాస్త్రి వ్యాఖ్యానమే.

వైదిక పౌరాణిక కావ్య శాస్త్రాల వక్రీకరణ ఈనాడు కుహనా దైవజ్ఞుల బ్రతుకు తెరువయింది. శూన్యంలోంచి వస్తువుల్ని సృష్టించి మూఢుల్ని నమ్మించే వాళ్ళు సృజన ప్రక్రియను ఎగతాళి చేసినట్లే.

ఒక రోజు తిరుమలప్పను పోలీసులు జీపు ఎక్కించటం గమనించాను. పోలీసు శాఖలో ఏ పెద్ద ఆఫీసరుకో గృహవాస్తు అవసరం వచ్చింది కాబోలు! అలా అయితే సగౌరవంగా ఫ్రంట్ సీటులో తీసుకపోతారుగదా! మరి సాధారణ పోలీసుల మధ్య వెనక కూచోవటమేమిటి?

తిరుమలప్పకు వాస్తు శాస్త్రంలో ప్రావీణ్య ముందని. ఫ్యాక్టరీలకు, బహుళ అంతస్తుల భవన నిర్మాణాలకు, సినిమా హాళ్ళకు, వ్యాపార సంస్థల కాంప్లెక్సులకు, దేవాలయాల నిర్మాణాలకు వాస్తు చెబుతాడని పెద్ద పెద్ద ధనికులు ఆయన్ని తీసుక పోతుంటారు. రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాలకు వెడుతూ ఉంటాడు. పారితోషికం కూడా బాగానే ముట్టుతుందని వాడుక. ఇటీవల కారుకొని దాని వెనుక వాస్తు వాహనమని శిల్పంకూడా చెక్కించాడు. వాస్తుకు సంబంధించి కొన్ని పుస్తకాలు కూడా ప్రచురించాడట. తిరుమలప్పను పోలీసులు తీసుకుపోవటానికి కారణం చాలా కాలందాకా బయటికి పొక్కలేదు. ఆ దారిగుండా తాతయ్యను ఆస్పత్రికి తీసుకుపోతున్నపుడు ఒక దృశ్యం నా కంట పడింది. ఒక పాతకాలపు- మరీ పాతది కాదు- పునాదిని పనివాళ్ళు కూలుస్తున్నారు. దిక్కులేందిగా ఉన్న ఆ పునాదిపై ఫారం కంప పెరిగిపోయి, పందులు పొర్లాడే, కుక్కలు జంటలు కట్టే, బీద సాదలకు, పని పిల్లలకు మరుగులేని దొడ్డిగా మారింది.

"ఈ పునాది ఎవరిది తాతయ్యా?" అడిగాను.

వాస్తుచెప్పే తిరుమలప్పదిదా"

ఆయన ధనికుడే గదా! పునాదిపై ఇల్లు కట్టుకోక ఇలా పగుల గొట్టిస్తున్నాడేమిటి?"

"కొన్న స్థలం లిటిగేషన్‌లో ఉండి ఇన్నాళ్ళూ ఇలా పాడు పడివుంది. ఈ మధ్యనే కోర్టులో తెగి వేరే వాళ్ళపరమైంది. పునాది వాస్తు బాగాలేదని ఈ కొత్త ఆసామి ఊడబీకిస్తున్నాడు. తిరుమలప్ప పేరుతో గూడా వాస్తు బాగా లేదట. ఈయన పేరుతో కొన్నిమార్పులతో బాగుందట' అన్నాడు తాతయ్య.

ఆవాళ తిరుమలప్పను ఎందుకు పోలీసులు జీపులో ఎక్కించుకున్నారో అర్థమయింది. కొత్త ఆసామిని చంపిస్తానని బెదిరింపుల వరకు పోయిం దట. స్థలమూ, కట్టడము, కోర్టు ఖర్చులు, పోలీసు లకు ముట్టజెప్పింది- వెరసి మోపెడయిందని చెవులు కొరుక్కున్నారు. తన విధానాలపై, శక్తిపై విశ్వాసాలు కోల్పోయినపుడే మనిషిలో తన్ను శాసించే నియంత్రణ శక్తి యేదో ఉందని బలహీనతలకు లోబడిపోతాడు.

మాచెల్లాయిని నిద్ర పుచ్చటం ఒక పెద్ద సమస్య. అమ్మ పనుల్లోఉండి ఉయ్యాల ఊపే పని

నాకు అప్పగించేది. జోలపాడి నిద్రపుచ్చటం నాకు చేతకాదు. ఎంతకూ నిద్రపోకపోతే చిరాకు, కోపం. స్కూలుటయం దగ్గర పడేకొద్దీ టెన్షన్. అది గుడ్లు మిటకరిస్తూ నా అసహనాన్ని పరీక్షించేది. అమ్మవచ్చి బూచాన్ని, దొంగోన్ని, దయ్యాల్ని గురించి చెప్పి నిద్రపుచ్చేది. చిన్నప్పుడు నేనూ చెల్లాయిలాగే నిద్ర విషయంలో అమ్మను బాధించేవాణ్ణట. చెల్లాయికి నాకు మధ్య ఎక్కువ ఎడం ఉన్నందువల్ల అయిదేళ్ళ వరకు అమ్మ పాలు తాగేందుకు గొడవ చేసే వాణ్ణని ఇరుగు పొరుగు వాళ్ళతో అమ్మ అంటూ వుంటుంది. 'అందుకే వెధవాయి దబ్బ పండులా నున్నగా, పచ్చగా ఎదిగాడు' అంటూ ముచ్చటపోతుంది.

'అమ్మా! బూచాడు ఎలా వుంటాడు?' అడిగాను.

'వెధవ కొంటె ప్రశ్నలు నీవూను. నీ కర్థం గాదులే' అంది అమ్మ.

'నన్నూ ఇలాగే బూచాన్ని చూపించి నిద్రపుచ్చేదానివా!'

'నిన్ను నేనేకాదు, ప్రతి అమ్మ తమ బిడ్డల్ని ఇలాగే భయపెట్టి నిద్ర పుచ్చుతుంది'

'అయితే బూచాడు భయపెట్టటానికే పనికొస్తాడన్నమాట'

అమ్మ పలకలేదు. ఇంత కంటే ఏ శ్రావ్యమైన సంగీతంతోనో నిద్రపుచ్చవచ్చుగదా! నిద్ర రావాలి కదా! అసలు నిద్ర పోకపోతే యేం? పనికద్దం అనుకున్నప్పుడు కనడమెందుకు? కనపడని లేదా అసలే లేని వీళ్ళకు మన మెందుకు భయపడాలి.

ఒకనాడు జ్యోతిష్యం చెప్పే చిన్ననాటి మిత్రుడు మా యింటికి వచ్చాడు. పలకరింపులు, ఫార్మాలిటీస్ అయ్యాక 'నీ డేట్ ఆఫ్ బర్త్ నాకు తెలుసు కనుక నీ జాతక చక్రం తయారు చేశాను. ఇటువైపు వస్తానని తెలీక తీసుకరాలేదు. ఈ సారి వచ్చేప్పుడు పట్టుక వస్తాను. నా రీడింగ్‌లో వచ్చిన ఫలితాల ప్రకారమే నీ జీవితం జరుగుతోంది. మరొక విషయం, మా అమ్మాయి పెళ్ళి ప్రయత్నాల్లో తిరుగుతున్నాను. డిగ్రీ చేసింది, ఇరవై నాలుగేళ్ళ వయస్సు. ఫేర్ పర్సనాలిటీ. నీ ఎరుకలో ఏదైనా సంబంధం ఉంటే నాకు తెలియజెయ్యి. పెట్టు పోతల్లో లోపం చెయ్య ను అన్నాడు'. ఎదురుగా మాట్లాడటానికి సంకోచించాను కాని, దిక్కూమొక్కూలేని, అసలు అలాంటి ఆలోచనలే నా మెదడు లోనికి రాని అంశాలు నాలో ఏ విధమైన చలనం తీసుకరాకపోగా కూతురు పెళ్ళి విషయం ప్రస్తావించటం మరీ విడ్డూరం. నా జాతకం గురించి తెల్పకుండా కూతురు పెళ్ళి ప్రస్తావనే గనుక తెచ్చివుంటే సంతోషంగా సంబంధాలకై వెదికి ఉండే వాణ్ణి మిత్ర ధర్మంగా. ఆమె జాతకంలో ఆమె పెళ్లి గడియలు ప్రస్తావనకు వచ్చివుండవా? మనిషి భవిష్యద్దర్శనం అంత గొప్పదైతే ప్రకృతి వైపరీత్యాలు, జనన మరణాలు, మారణ హోమాలు ఎందుకు సంభవిస్తాయి. అసలు మనిషి తాను మనిషిననే భావన నుండి బయట పడ్డాడు గనుకనే, తాను సైతానుగానో, దైవంగానో నటిస్తున్నాడు.

నేను ఇంజనీరింగ్ చదివే రోజుల్లో సాంకేతిక విశ్వ విద్యాలయం ప్రతిసంవత్సరం అంతర్ కళా శాలల మధ్య సాంస్కృతిక సంబంధమైన పోటీల్ని నిర్వహించడముంది. బహుమతి ప్రదానమూ ఉంది. నేను పాల్గొననుగాని శ్రోతల్లో మాత్రం నాలాంటి జిజ్ఞాసువులు తక్కువే ఉంటారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించే దృష్టి అలవడింది. గురజాడ వారి "మంచి గతమున కొంచెమేనోయి" అనే భావం నన్ను కట్టివేసింది. 'కన్ను గానని వస్తుతత్త్వం కాంచనేర్వరులింగి రీజులు' అనే గేయం నాకు ఆదర్శమయింది. ప్రశ్నించే గుణం గోపిచంద్ నుండి, సత్యాన్వేషణ జి.కే. నుంచి అలవడింది. చాలామంది నన్నువింతగా చూస్తారు. వాళ్ళచూపుల్లో నేను ప్రత్యేకమైన వాణ్ణిగా నన్ను నేనే బేరీజువేసుకుంటాను. హేతుబద్ధతకు డా. కోవూర్ నాకు ఆదర్శం.

ప్రతిభ ఎక్కడున్నా నన్ను నేను అర్పించు కుంటాను. పోటీలో పాల్గొనే అభ్యర్థుల జాబితాలో 'శుభద' పేరు కన్పించగానే ప్రేక్షకుల గ్యాలరీలో కూర్చున్నాను. ఎంతో విస్తృతమైన సాహిత్య పరిజ్ఞానం శుభదకుంది. ఇండియాటుడే లాంటి ఆంగ్ల మాధ్య మం పత్రికల్లో ఆమె వ్యాసాలు నన్ను ఆకట్టుకున్నాయి. మాట్లాడటం కంటే చదవటానికి, వినటానికి ప్రాధాన్య మిచ్చేతత్వం నాది. మనస్సు నిశ్శబ్దంగా తనలో తానే మాట్లాడుకొంటుంది కాబోలు, ఆ సమయంలో అలాంటి వ్యక్తి ముఖంలో లోతైన విషయచర్చ గుడుసుళ్ళూ తిరుగుతూంటుంది కాబోలు, పరిసరాల పరిజ్ఞానం జడీభూతమవుతుంది. ముఖంలో అన్యమనస్కత, కళ్ళలోతుల్లో తీవ్రమైన అన్వేషణ, హృదయంలో తంత్రి ధ్వనిస్తుందేమో.

ఇంతవరకు శుభద రచనలు తప్ప ఆమె నెరుగను. నాలో ఆమె ఆరాధనై కూచుంది. కార్య నిర్వాహకులు అయిదు నిమిషాలముందు విషయం ప్రకటించి అక్షరక్రమంలో పిలుస్తారట, అభ్యర్థులు ఇతరుల ప్రసంగాల్ని వినే అవకాశంలేకుండా దూరంగా ఉంచారట. ఆనాటి చర్చనీయాంశం 'దాంపత్యం – సంతానం'.

జీవ పరిణామ క్రమదశలో వివాహం ఒక సుప్రతిష్ఠిత వ్యవస్థ. స్మృతులు, ధర్మ శాస్త్రాలు ఈ వ్యవస్థను అధికంగా ప్రశంసించాయి. కాలక్రమంలో ప్రవక్తలు భిన్న భావాలలో విశ్లేషించారు. మిగిలిన మూడు ఆశ్రమాలకు స్వస్తిచెప్పి కొందరు– ముఖ్యంగా శంకరాచార్యులు, వివేకానందుడు మొదలైనవారు– తురీయాశ్రమం– అదే సన్యాసం– స్వీకరించారు. తమ బోధలలో ముక్తి ప్రాప్తికిఇదే ధారకమన్న భావన స్ఫురిస్తుంది.

పునరుత్పత్తి విధానానికి దాంపత్యం అవసరం లేదంటాడు ప్లేటో. వివాహ విధివల్ల స్త్రీ పురుషులలో స్వార్థం ప్రబలిపోతుంది. స్వేచ్ఛగా ప్రపంచంలోకి అడుగిడిన వ్యక్తులు తమ స్వేచ్ఛను కోల్పోయి బాంధ వ్యాలనే సంకెళ్ళలో చిక్కుకోవటం ప్లేటో నిరసించాడు. దాంపత్యంలోని డొల్లతనం సోక్రటీస్, కబీరు మొదలైన తాత్త్వికుల జీవితాలు వెల్లడి చేశాయి. కనుక దాంపత్యమనే వ్యవస్థ తప్పని సరి అనే సూచన ఎక్కడాలేదు.

సంతాన ప్రాప్తికి దాంపత్య మవసరమనే సంప్రదాయ భావనల్ని ప్రశ్నించడం అభ్యుదయమా? అరాచకమా? "ప్రజా తంతు మా వ్యవత్సేత్సీః" అనే ఉపనిషత్సూక్తిలో వివాహ ప్రసక్తి లేదుకాని సృష్టిని తెగ తెంచవద్దనే సూచన వుంది. కావ్యోత్పత్తి యుగంలో కాళిదాసు తన రఘు వంశ కావ్యంలో "యౌవనే విషయైషినామ్" అని శృంగార ప్రాముఖ్య ప్రసక్తి తెచ్చి అనంతరం 'ప్రజాయైగృహమేధినామ్' అని పరస్పర విరుద్ధ ప్రకటనలు



ప్రకాశంజిల్లా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తెలుగు సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో మేళ్ళచెరువు లక్ష్మీకాంతారావు రచించిన "విశ్వలోచనం" ఆవిష్కరణ సందర్భంగా శ్రీమతి పి. సుదామారుతి, యు.వి. రత్నం, మేళ్లచెరువు లక్ష్మీకాంతారావు (రచయిత), డా॥ నూనె అంకమ్మరావు, శ్రీ పద్యవిద్వన్మణి అక్కిరాజు సుందరరామకృష్ణ, అభినవ తెనాలి రామకృష్ణ, డా॥ మాచిరాజు రామచంద్రరావు, చిత్రకారులు డా॥ నూకతోటి రవికుమార్.

చేశాడు. అదే కావ్యంలో దిలీపుడు భార్యా సహితంగా నందినీ ధేనువును సేవించి రఘు మహారాజును సంతానంగా పొందటం, దశరథుడు పుత్ర కామేష్టి నిర్వహించి సంతానం పొందటం ప్రముఖంగా చిత్రించబడింది. ఈ విధమైన ప్రక్రియ లకు పూర్వోత్తర జన్మల ప్రసక్తి ప్రముఖ స్థానం వహిస్తుంది.

కఠోపనిషత్తులో యముడు నచికేతునికి నరకలోకస్థుల శిక్షల్ని విస్తరించి చెప్పాడు. అందులో 'పున్నామ నరక' ప్రసక్తి కనపడదు. ధర్మశాస్త్రాలు పురుష సంతానంపై ప్రత్యేక శ్రద్ధ చూపించి వైవాహిక వ్యవస్థను వికృతంగా ప్రదర్శించాయి. స్త్రీ పురుషుల మధ్య ఎప్పటికీ చెరగని పెద్ద అఘాతాన్ని సృష్టించాయి.

దాంపత్యానికి ప్రయోజనం సంతానమని, స్త్రీకి మాతృత్వం ఒక మధురమైన అనుభూతి అని, వివాహం చేసుకొని సంతానం పొందలేని జంట గొడ్డుమోతుదని లోకంలో ఒక ఆలోచన ఉంది. తల్లి దండ్రుల మరణానంతరం ఉత్తమ లోక ప్రాప్తికి ఉత్తర ప్రక్రియలు నడపడానికి పుత్ర సంతానానికి ధర్మ శాస్త్రాలు అర్హత నాపాదించాయి. 'అపుత్రస్యగతిర్నాస్తి స్వర్గే నైవచ' అని గట్టిగా ప్రతిపాదించాయి. ఉత్తమ లోకాలైన స్వర్గం, కైలాసం, వైకుంఠం, సత్యలోకాల అస్తిత్వం ప్రశ్నార్థకం కాదా? యుద్ధ విజేతల, మృతుల వీర స్వర్గం కల్పితం కాదా? ప్రజలు భావిస్తున్న చతుర్దశ భువనాలు ఎక్కడ? ఏనాటివి?" ఇలా సాగింది శుభద ఉపన్యాసం.

శుభద వాగ్ధాటిని యెదుర్కొనే ప్రత్యర్థుల సామాన్య విషయాలు ఎవరినీ ఆకట్టుకోలేదు. న్యాయనిర్ణేతలలో ఆస్తిక భావజాలమగ్నులు శుభదను ఎన్నిక చేస్తారనే నమ్మకం నాకు సడలింది. ఆమె చివరివక్త. ప్రేక్షకులలో ఉత్కంఠ పెరిగింది. ముగ్గురు న్యాయ నిర్ణేతలు శుభద అభిప్రాయాల్ని సమర్థించి బహుమతి ప్రకటించారు. ఇంత స్వల్ప వ్యవధిలో అంత గాఢమైన విషయాన్ని వైదిక కాలాన్నుండి నేటి దాకా సహేతుకంగా సమర్థించిన శుభద విజ్ఞానం ఘనీభవించిన మేధల్ని కూడా కరిగించటం ఒక విజయం. నా అభిప్రాయాలతో ఏకీభవించే ఒక వ్యక్తి ఉన్నందుకు ఆనందమయింది.

'దైవజ్ఞులమనే వాళ్ళు అమాయక ప్రజల్ని నమ్మించి లాభాల్ని పొందే వంచకులు. భౌతిక దర్శన విచారానికి ఆవల నున్న విషయాల్ని, ప్రకృతికతీత విషయాల్ని సూచించేదిగా నమ్మిస్తారు. ప్రాథమికమైన సర్వ సామాన్య సూత్రాల కార్యాకారణ జ్ఞానమైన వివేకం చాలా మందిలో పనిచేయదు' అంటుంది శుభద.

నేను వైజాగ్‌లో ఇంజనీరింగ్‌లో చేరడానికి మామయ్య నాకు తోడుగా వచ్చాడు. పట్టుబట్టి ఒకరోజు ముందే నన్ను బయలుదేర తీశాడు. మామయ్య అగ్రికల్చర్ డిపార్ట్‌మెంటులో జాయింట్ డైరెక్టరు. అమ్మకు చాలా ఇష్టమైన అన్న. రాజమండ్రి వరకే టికెట్ కొన్నందున అక్కడ దిగాము. నా కైతే రాజమండ్రిలో ఏ పనీలేదు. అక్కడా యిక్కడా ఆనుపానులడిగి ఒక జ్యోతిష్కుడి దగ్గరకు తీసు కెళ్ళాడు. నుదుట విభూతి రేఖలు, మెడలో రుద్రాక్ష మాలలు, పైన ఎర్ర రంగు వలెవాటు- చూడగానే జ్యోతిష్యంలో తలపండిన వ్యక్తి అనిపించాడు. ఆయన చెయ్యి చూడడు, జాతక చక్రం చూడడు. జన్మతేది, తిథి అడిగి పది తాటాకు కట్టల

కవిత

# ఒక అసెక్సువల్ వ్యథ

హెచ్చార్కె

ఏమీ చెప్పలేకనే
ఇంత శబ్దమున్నూ
మనిషిగా కనిపించలేకనే
ఇన్ని చర్మాలున్నూ
నవ్వులు పంచలేకనే
వళ్లు గగుర్పొడిచే చమత్కారాలు.
అదిగో ఒక చెయ్యి లేస్తోంది.
ఊరుకుంటే, నమస్కరిస్తుంది.
భయమేయడం లేదూ?
దాన్ని కన్రెప్పల మధ్య బిగించి విరిచె
య్యాలనిపించడంలేదూ?
పేటికలో శవం పెదిమలు తడుముకుంటోంది.
చాల్లేదు దానికి.
సకల సౌందర్యాల్నీ తీసుకు రమ్మంటోంది
సహగమనానికి.
దాన్ని తగలెయ్యడమెలాగో తెలియక
నువ్వుగింజుకోడంలేదూ?
తెలియడం లేదా?
నిజమే
అడుక్కు దిగే కొద్దీ
తిర్గి రానివ్వని బురద
పువ్వు విచ్చుకుంటున్నప్పుడు కన్ను తెరిచి వుండదు.
రెప్పలు విడదీసేలోపు పువ్వు ముడుచుకుపోతుంది
నీరు వరదలెత్తినప్పుడు తాగడానికి దోసిలుండదు.
దోసిలి సాచేలోపు నీరు ఇంకిపోతుంది.
నీటిని నిలువరించే చెట్లను కొట్టేసిందెవరు,
వేర్లతోసహా?
ఇంకా అర్థంకాలేదా?
నాతో కాదిక,
అదిగో...
మన్మథుని వింటి బద్దను నరికి
పావలాకొక ముక్క అమ్ముతున్నాడతడు
వెళ్ళు, బేరమాడు, కొనుక్కో నవిలెయ్, వూసెయ్
ఎడ తెగని, ఎవరికి ఎవరూ ఏమీ చెప్పని
సెల్‌ఫోన్ కబుర్లమధ్య




**224 పేజీలతో**

**80 మంది ప్రముఖ రచయితలతో,**

**మల్లాది వెంకట కృష్ణమూర్తి**

**సెంటర్‌స్ప్రెడ్‌తో 'చినుకు'**

**నాలుగవ వార్షిక ప్రత్యేక సంచిక**

**వెల రు.35/- (పోస్టేజితో సహా).**

**కావలసినవారు ఎం.ఓ. ద్వారా 'చినుకు'**

**కార్యాలయానికి పంపించగలరు.**

చినుకు మాసపత్రిక, దత్తాస్ నయాబజార్,
రాజ్ యువరాజ్ థియేటర్స్ ఎదురుగా,
గాంధీనగర్, విజయవాడ - 520 003.
☎ 0866-6640595, E-mail :
editor_chinuku@yahoo.com

దొంతరలోంచి ఒక దుమ్ముధూళి మూగిన పుస్తకాన్ని దులిపి వ్యాస పీఠంపై పెట్టి కొన్ని పేజీలు అటూ ఇటూ తిప్పి మామయ్య పేరుకు దగ్గర దగ్గరగా ఉన్న ఒక పేరు చెప్పి నాడీ గ్రంథంలో ఇదే నీ జాతకం అన్నాడు. మామయ్యలో ఉత్సాహం పెరిగి ముందుకు జరిగాడు.

ఏవో కొన్ని శ్లోకాలు చదివాడు. మామ ముఖంవైపు ఎగాదిగా చూసి 'మీరు ఒక చెవికి, ముఖ్యంగా ఎడమ చెవికి ఒక లోలాకు – ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా పెట్టుకోండి' అన్నాడు.

'దాని ఉపయోగం, అది చేయబోయే అద్భుతాలు మీకు ముందు ముందు అనుభవంలోకి వస్తాయి' అని నాడీ గ్రంథంలో లేని ఒక ప్రైవేటు శ్లోకం చదివాడు.

'ఉత్తరముఖం తిరిగి మూత్ర విసర్జన చెయ్యొద్దు. ప్రతి మంగళవారం ఆంజనేయస్వామికి అభిషేకం చేయించు. మీ పిల్లలకున్న పెద్ద పెద్ద దోషాలు తొలగిపోతాయి' ఈ మాటలకు కూడా సాధికారికమైన నాడీ గ్రంథం చూడలేదు. ఒక దిక్కుకున్న పవిత్రత ఇంకో దిక్కుకుండదా? రోజుల్లో మంచీ – చెడూ అంటూ ఉంటే చెడ్డరోజును వారం లోంచి తొలగించ వచ్చుగదా! మనిషిలోని భయమనే దౌర్బల్యమే ఈ విశ్వాసాల్లో ముంచుతుంది.

జ్యోతిష్కుడు చెప్పిన మాటలన్నింటికీ మామయ్య తలూపాడు. ముఖంలో ఆశ్చర్యం, అద్భుత స్థితి, ఆమోదం, ప్రమోదం ఇంకా ఏవేవో అలాంటి భావాల్ని చదివాను. గురికి బారెడు దూరంలో జ్యోతిష్కుడు విషయాలు వెలిబుచ్చాడు. ఏదో కొంత మొత్తమిచ్చి బయలుదేరాం. 'ఆయన చెప్పిన అంశాలు మన జీవితానికి అన్వయించు కోవాలి. యథాతథంగా ఎవరూ చెప్పలేరు. నాకు నచ్చింది' అన్నాడు మామయ్య. అవును – కాదు అనటానికి నావద్ద ఏ విశ్వాసంలేదు. నా చదువుపట్ల, నా ఆర్థిక పరిస్థితుల అంచనాలో నా తెలివితేటల్లో, అమ్మను మెప్పించటంలో మామయ్య ప్రమేయం ఉంది. మా వంశీకుల్లో మామయ్యే పెద్ద ఉద్యోగి. నాకే గాక మా బంధువర్గంలోను మామయ్యకు మంచి గౌరవముంది.

మామయ్యకు ఒక కొడుకు, ఒక కూతురు. ఇద్దరూ ప్రతిభావంతులు. మెడిసిన్‌లో పి.జి.చేశారు. నేను ఉన్నత విద్యకై లండన్‌లో ఉన్నప్పుడు కుటుంబంలో జరిగిన చాలా విషయాలు నాకు అందుబాటులోలేవు. మామయ్యకు మెంటల్ డీ రైల్‌మెంట్ వచ్చినట్టు అమ్మ చెప్పింది. పిచ్చిపట్టినట్లు గుళ్ళూ గోపురాలు తిరిగాడట. ఇంటిపట్టున ఉండడట. అత్తయ్య కూడా ఇంట్లో జరిగిన సంఘటనకు చలించి, మానసిక స్థితి చెడి చనిపోయిందట. లండన్ నుంచి నేను తిరిగి వచ్చాక మామయ్య ఒకసారి వచ్చాడు. నన్ను ఆనవాలు పట్టలేక, వివరించినా అలా – ఇలా తలూపి వెళ్ళిపోయాడు. స్థిర నివాసం ఏర్పరచుకోలేదు. పెన్షన్ ఎలా ఉపయోగించుకుంటున్నాడో కూడా అమ్మ చెప్పలేకపోయింది.

• తల్లి గర్భం ఒక జైలుగా భావించే మనస్తత్వం ఇంకా జైల్లోనే ఉంది. మన బిడ్డలపై మనకు అధికారం ఉంటుందనుకోవటంలో దుర్జనత్వం, వాళ్ళ ఆలోచనపై అదుపు అన్యాయం, చర్యలపై కట్టడి వ్యర్థం అని తెలిసికొనేంత వరకు వ్యక్తుల జీవితంలో సుఖం తక్కువ' అంటుంది శుభద. అల్లుని మంచితనం కూతురి దురుసు ప్రవర్తనతో పోటీపడ లేకపోయింది. ఆమె బలహీనత డ్రగ్ అడిక్షన్. కొడుకు శాడిస్ట్, పోలీగమీ. కోడలు విడాకులు తీసుకోవటం.

నాడీ గ్రంథం చదివి చెప్పిన జ్యోతిష్కుడు నా తలలోకి వచ్చాడు. 'మేకకి పులినీ,కోడికి నక్కనీ, కప్పకి పామునీ భగవంతుడు జోడీ కట్టిస్తాడు' అనే భావం వచ్చే మాటలు కొన్ని గొణిగినట్లు గుర్తు. పిల్లలు పెద్దల ప్రమేయం లేకుండానే తమ భాగస్వాముల్ని తామే ఎన్నుకొని మామయ్యకు, అత్తయ్యకు మనస్తాపం కలిగించినట్లు అమ్మ చెప్పింది. పెద్ద ఘర్షణ జరిగి అత్తయ్య ఆత్మహత్యకు పాల్పడిందట. – పిల్లల దాంపత్యం కూడా దారుణంగా విఫలమై గృహ హింసలతో సరిగా సాగక ఎడారి బ్రతుకులయ్యాయట. మామయ్య మనస్థితి ఇలా కావటానికి నాకు వివరణలు అవసరం లేకపోయింది. ఇంతటి విజ్ఞానం విస్తరించిన రోజుల్లో విద్యావంతులు సైతం ఎందుకిలా మానసిక వైకల్యానికి పాలుపడతారు? విధి, అదృష్టం మరేదో మనిషిని నడిపిస్తుందని నమ్మాలా? మనిషి తన బ్రతుక్కి ఎవరినో బాధ్యుల్ని చేయటం న్యాయమా? హింసాప్రవృత్తి మానవ లక్షణమా? జ్ఞానులు, వైజ్ఞానికులు దీపకారులు కాలేరా?

మామయ్యను ఏదైనా వృద్ధాశ్రమంలో చేరిస్తే! అక్కడైనా గతం మరచి స్థిమితంగా ఉండగలడా? దైవాన్ని నమ్మిన మామయ్యనుదైవం ఇంత దారుణంగా, నిష్కరుణగా వంచించటమా? దైన్యానికి మారురూపంగా నిలబడ్డ మామయ్యను నేను ఆదుకోలేనా? కనపడని దైవానికి మోకరిల్లే బదులు దైన్యాన్ని మూట కట్టుకున్న మామయ్య లాంటి వాళ్ళకు నేనేమీ చేయలేనా?

కలత నిదుర, స్వప్నాల దొంతరలు నెత్తికెత్తుకోవలసిన బాధ్యతలు, కర్తవ్యాలు, ఆలోచనలు, అస్తినాస్తుల మధ్య ఊగిసలాట, మనిషిలో విశ్వ మానవుణ్ణి దర్శించాలనే తపన. జాగృతిలోకి నడిపించాయి.

శుభద నాకు మార్గదర్శకమయింది. ఆమె ఒక ప్రత్యేకమైన వ్యక్తి. ఆ వయస్సులో ఇంతటి నిశ్చితమైన అభిప్రాయాలు ఘనీభవించటం ఆశ్చర్యమే. తల్లిదండ్రుల్ని, ఇరుగుపొరుగు వాళ్లను, ఉపదేశకుల్ని సైతం నిరుత్తరుల్ని చేయగల మేధ ఆమెది. క్షుద్ర, కుత్సిత, స్వార్థపూరిత కుహనా ఆశయవాదుల్ని ఆమెలా సోపపత్తికంగా ఎదుర్కోగల ధైర్యం ఎంత మందికుంటుంది? సాంప్రదాయిక చర్య ప్రతిదీ ఆమె ప్రశ్నకు లోనవుతుంది. ఆమె హృదయంలో నాకు సుకుమారమైన చోటు లభించడానికి నా ఆరాధనాతత్త్వమే కారణం కావచ్చు. ఎంతటి దీర్ఘ దృష్టి, ఎంతలోతైన ఆలోచన, ఎదుటి వాణ్ణి క్షణమాత్రంలో తన వాదనాపటిమకు, శైలికి, సంభాషణా చాతుర్యానికి కట్టిపడవేసే అద్భుత శక్తి. వివేకా నందుడో, అరవిందుడో తళుక్కు మంటాడు. నా ఫోన్ కాల్ రిసీవ్ చేసుకొని శుభద వచ్చింది. ఆమెను చూస్తూ ఆమె మాటల్లోని నైశిత్యాన్ని వింటూ. ఆమె భావ జాలాన్ని ఆహ్వానిస్తూ, ఆస్వాదిస్తూ చలన శీలమైన కాలాన్ని మరిచిపోవచ్చు.

మన ఆలోచనలపై, మన ప్రయత్నాలపై, మన నిర్ణయాలపై మనకు నమ్మకం కుదరాలి. 'సమాజాన్ని ఒక ఆర్గానిక్ కమ్యూనిటీగా' భావించ గల్గితే ఒంటరితనం వేదనకు గురికాదు అంటుంది' శుభద.

